నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 28 సెప్టెంబర్ 2024

## ప్రశాంతంగా అమ్మ దర్శనం జరగాలి

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదు

బందోబస్త్ సిబ్బంది ఉపయోగించు పరికరాలను పరిశీలించిన సీపీ

వివరాలు 2లో...



# నష్టపరిహారాన్ని రుణం కింద జమచేయెుద్దు



ఆటో డెబిట్ అయితే తిరిగి లబ్ధిదారునికి చెల్లించాలి

బాధితులను కష్టాల నుంచి గట్టెక్కించడంలో బ్యాంకర్లు భాగస్వాములుకండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా ముంపునకు గురై సర్వం కోల్పోయిన నివాసితులను 2



# సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- 'మచిలీపట్నం-రేపల్లే రైల్వే లైన్' అంశంపై మంత్రితో రెండోసారి భేటీ
- రైల్వే లైన్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న రైల్వే మంత్రి, ఉన్నతాధికారులు
- త్వరితగతిన అధ్యయనం చేపట్టాలని కోరిన ఎంపీ బాలశౌరి

వివరాలు 6లో

## వర్షం పడితే ఇళ్లల్లోనికి నీళ్లు...

సీతనపల్లి ఎస్సీ కాలనీ పరిస్థితి

నీటి నిల్వతో రోగాల బారిన ప్రజలు

కనీసం కచ్చా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతి 6





## అందమైన విజయవాడ కోసం..

- స్వచ్ఛత హి సేవలో వీఎంసీ ఎంతో కృషి
- అభివృద్ధి చేయటానికి ముందడుగు వేస్తున్నాం
- 100 రోజుల వ్యవధిలోనే ప్రజాదరణ పొందాం
- ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ అందాలను మరింత పెంచేందుకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నగరంలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలలో వాల్ పెయింటింగ్స్‌ను నిర్వహిస్తున్నట్లు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు తెలిపారు. విజయవాడ నగర పాలక కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కామినేని నగర్, డొంక రోడ్‌లో గల గోడలపైన అందమైన పెయింటింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు పాల్గొని గోడల పైన అందమైన పెయింటింగ్లను వేసి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మిగతా 2లో...

## నూతన అబ్కారీ పాలసీ అమలు సిద్ధం కావాలి



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ నిషాంత్ కుమార్

ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష

ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు, సమయపాలన తప్పని సరి

6లో

## సీపీఎం 2వ శాఖ కార్యదర్శిగా షేక్ గౌస్ మియా ఎన్నిక



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ :** మండలంలోని షేర్ మహ మ్మద్ పేట గ్రామంలో సిపిఎం పార్టీ 2వ గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ గౌస్ మియా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో కాకర్ల బాలు ఇంటి వద్ద గురువారం సిపిఎం పార్టీ గ్రామ 2వ శాఖ మహాసభ సోమోజు రామనాథం అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు సిపి ఎం పార్టీ జెండాను కాకర్ల బాలు ఆవిష్కరించారు. ఈ మహాసభలో 4 తీర్మా నాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. గ్రామంలో కోతులు, కుక్క లు విపరీతంగా ఉన్నాయని ఈ సమస్యను పరిష్కరించాలని, ఇటీవల వచ్చిన వరదల కారణంగా రైతు రుణాల వడ్డీ మాఫీ, రైతు రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, వరదలకు కొట్టుకుపోయిన పంట భూములను ప్రభుత్వమే బాగు చేయించి రైతులకు ఇవ్వాలని, శాఖ పరిధిలోని డ్రైనేజీలను ఆరు నెలలకు ఒకసారి మాత్రమే తీస్తున్నారని నెల నెల డ్రైనేజీని తీయించాలని మహాసభ ఏకేగ్రంగా తీర్మానించారు. ఈ మహాసభకు జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు ఎం కరుణ, షేక్ మేరా సాహెబ్, చల్లా శ్రీను పాల్గొన్నారు.

## భయపెడుతున్న వీధి కుక్కలు




**నందిగామ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** వీధి కుక్కలు ప్రజల్ని భయాందోళ నకు గురిచేస్తున్నాయి. మండల కేంద్రంలో మండలంలోని గ్రామాల్లో ఎక్కడ చూసినా వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి.వీటి వలన పిల్లలు పెద్దలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.పాదచారులు ద్విచక్ర వాహన దారుల వెంట కుక్కలు పడటం వల్ల వారు ప్రమాదాలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు బజార్లోకి రావాలంటేనే భయపడుతున్నారు. ఏ వీధిలో చూసినా ఐదు నుండి 10 వరకు కుక్కలు ప్రజల్ని భయ బ్రాంతులకు గురి చేస్తు న్నాయి. రాత్రి సమయాల్లో ఇంటికి వెళ్లాలంటే ప్రతి ఒక్కరికి నరకం కనబ డుతుంది. పాడి గేదెలను సైతం వీధి కుక్కలు వదలటం లేదు. లేగ దూడలను విచక్షణారహితంగా కరిచి పొట్టను పెట్టుకుంటున్నా యి. సంబంధిత పంచాయతీ అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో మండల కేంద్రంలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు కుక్కలను నియంత్రించే మార్గదర్శకాలను, వాటిని దూర ప్రాంతాలను తరలించే ప్రయత్నాలను చేయాలని లేనిచో వాటి వలన మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మండల ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## ఉదయభానుని కలిసిన దేవిరెడ్డి శ్రీను



**నందిగామ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేన పార్టీలో చేరటం ఉమ్మడి కృష్ణా జిల్లాకి జవసత్వాలను తెచ్చిందని స్థానిక జనసేన నేత దేవిరెడ్డి శ్రీనివాసరావు ఉప్పొంగారు. భాను రాక జనసేన పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నెలకొల్పిందన్నారు. జిల్లా అంతటా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ దీనిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన భానుని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా ప్రస్తుత రాజకీయాల గురించి చర్చించుకున్నారు.

## కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్‌గా వీటీఎస్ నాగేశ్వరరావు



**నందిగామ సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధం గా చర్యలు తీసుకుం టానని సబ్ రిజిస్ట్రార్ వీటి ఎస్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్‌గా ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ భూముల స్థిరాస్తుల క్రయవిక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు అన్ని డాక్యుమెంట్లు సజావుగా ఉంటేనే చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా కంచికచర్ల వచ్చారు.

# ప్రశాంతంగా అమ్మ దర్శనం జరగాలి





**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదు**

**బందోబస్త్ సిబ్బంది ఉపయోగించు పరికరాలను**

**పరిశీలించిన సీపీ**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్ర తల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న భారీ బంధోబస్త్ ఏర్పాట్లలో భాగంగా బందోబస్త్ సిబ్బంది ఉపయోగించు పరికరాలైన బెల్ హెల్లర్స్, రోప్, మైక్ అనౌన్స్మెంట్ సాధనాలు, లైట్స్ మొదలైన పరికరాలను సి.ఏ.ఆర్.గ్రౌండ్ లో ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పరిశీలించి అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్, తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, సి.ఏ.ఆర్ అధికారులతో కలిసి ఏ.ఆర్.గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి కలుగకుండా ఉండేందుకు వారికి తగు సమాచారం అందించెందుకు అనువుగా ముఖ్య ప్రదేశాలలో మైక్ అనౌన్స్మెంట్‌లు చేసే విధంగా, రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించెందుకు బెల్ హెల్లర్ లను, అవసరమైన ప్రదేశాలలో ఉపయోగించడానికి డ్రగన్ లైట్స్‌లను, రద్దీని క్రమబద్ధీకరించడానికి ఉపయోగించు రోప్‌లను పరిశీలించి వాటిని ఉప యోగించు విషయంలో అధికారులకు తగు సూచనలు, సలహాలను అందించారు.

అదేవిధంగా కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించి అన్ని ముఖ్య ప్రదేశాలను కవర్ చేసేవిధంగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జరీ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, సి.ఎస్.డబ్ల్యు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్. ఉదయా రాణి, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నష్టపరిహారాన్ని రుణం కింద జమచేయొద్దు



(మొదటిపేజీ తరువాయి)

ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని.. ఇలా జమచేసిన సొమ్మును లబ్ధిదారునికి అప్పటికే ఉన్న రుణం కింద ఎట్టిపరిస్థితుల్లోనూ జమచేయొద్దని.. ఒకవేళ ఆటో డెబిట్ ద్వారా అడ్జెస్ట్ జరిగి ఉంటే లబ్ధిదారున్ని స్వయంగా పిలిచి ఆర్థిక సహాయం మొత్తాన్ని నగదు రూపంలో నేరుగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్నర్ సృజన 9వ జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్‌ఆర్‌సీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల వరదల కారణంగా జిల్లాలో ముంపునకు గురైన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, నేరుగా డీబీటీ ద్వారా వారి ఖాతాల్లో జమచేస్తున్నట్లు ఆమె తెలిపారు. దాదాపు నష్టపోయిన 90 వేల కుటుంబాలతో పాటు వ్యాపార, వాణిజ్య ఆస్తి నష్టాలకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని పారదర్శకంగా లబ్ధిదారులకు అందించేందుకు వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నట్లు ఆమె తెలిపారు. లబ్ధిదారులు బ్యాంకుల నుంచి ఇప్పటికే ఏవిధమైన రుణాలునైనా తీసుకొని ఉంటే జమచేసిన ఆర్థిక సహాయాన్ని రుణం కింద జమచేసుకోవద్దని సూచించారు. సర్వంకోల్పోయి ఎన్నో ఆర్థిక మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ విషయంలో బ్యాంకుల భాగస్వామ్యం అవసరమన్నారు. జమచేసిన సొమ్ము ఆటోమేటిక్‌గా రుణ తిరిగి చెల్లింపు కింద కట్ అయినట్లు గుర్తిస్తే ఆయా బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు సమాచారమందించి, తిరిగి వారికి నగదు రూపంలో ఆర్థిక సహకారాన్ని అందించి వారు ఇబ్బందుల నుంచి బయటపడేయడంలో సహకరించాలని కలెక్టర్ సృజన బ్యాంకు అధికారులకు సూచించారు. దీనిపై కలెక్టర్ సూచనలను పరిగణనలోకి తీసుకొని తప్పనిసరిగా ఆర్థిక సహాయం బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటామని, లబ్ధిదారులకు సహకరించడంలో బ్యాంకర్లు ముందుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్‌డీవో పీఎం పూర్ణిమ, సమావేశ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.





## అందమైన విజయవాడ కోసం..

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రా మ్మోహన్ రావు మాట్లాడుతూ విజ యవాడ అందాలను మరింత పెంచ టానికి స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో విజయవాడ నగరపాలక సంస్థ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు సహాయ సహకా రాలతో విజయవాడను అభివృద్ధి చే యటానికి ప్రతి ఒక్క కార్యక్రమంలో తాము ముందడుగు వేస్తున్నామని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల వ్యవధిలోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్ర మాలు, ప్రజాదరణ పొందారని తెలి పారు. స్వచ్ఛత హి సేవా కార్యక్ర మంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. స్వచ్ఛత హి సేవా కార్యక్ర మంలో భాగంగా స్లం ట్రాన్స్ఫర్మేషన్ చేస్తున్నామని తెలిపారు. నగర పరి ధిలో ఉన్న మురికివాడల్లో అందమైన వాల్ పెయింటింగ్స్ ద్వారా ఒక అం దమైన మార్పుని తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్ ముమ్మినేని ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణం పనులు ముమ్మరం చేయాలి



## అవగాహన సదస్సులు నిర్వహించాలి

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించి గృహ నిర్మాణం పనులు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నుండి గృహ నిర్మాణం పై క్షేత్రాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని లేఅవుట్లలోను, కమ్యూనిటీ హాళ్లలోనూ గృహ నిర్మాణాల లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి పిఎంఎవై పట్టణ గ్రామీణ గృహ నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతినిధుల సహకారంతో గృహ నిర్మాణం పురోగతి సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గృహాలు వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరికి ఎలాంటి పరిస్థితిలోనైనా పూర్తి కావాలన్నారు. ప్రస్తుతం ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మరల కొత్తగా వచ్చే ఇల్లు మంజూరు చేసే అవకాశం లేదని స్పష్టంగా తెలియజేయాలన్నారు. అలాగే ఇప్పటికే గృహాలు మంజూరైన వారికి యూనిట్ విలువ పెంచుతారనే అపోహ పడవద్దని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. ఏమైనా ఆర్థిక సహాయం అవసరం అయితే పొదుపు సంఘాల నుండి రుణాలు అందించేందుకు కృషి చేస్తామని తెలియజేయాలన్నారు. గృహ నిర్మాణానికి కావలసిన స్టీలు సిమెంటు ఇసుక తదితర సామాగ్రిని, కూలీలు మేస్త్రీలు సమకూరుస్తామని చెప్పాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి హౌసింగ్ ఈ ఈ వెంకట్రావు, డి ఈ రమేష్ బాబు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 13న గుంటూరులో ఇండియా పోస్ట్ రన్ నిర్వహిస్తాం



**విజయవాడ మేజర్ న్యూస్ :** చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ వారు జాతీయ తపాలా వారోత్సవాల సందర్భంగా అక్టోబర్ 13న గుంటూరులో ఇండియా పోస్ట్ రన్ 2024ను నిర్వహించాలని పోస్ట్ మాస్టర్ జనరల్ విజయవాడ రీజియన్ డి.యస్ వి ఆర్ మూర్తి అన్నారు. ఫిట్ ఇండియా ఫిట్ ఆంధ్ర ప్రదేశ్ దృష్ట్యా ఫిట్నెస్ ఆరోగ్యంపై పునరాలోచించేలా రోజువారీ నడిచేవారు/జాగర్లు, క్రీడా ప్రేమికులు, యువత అందరినీ ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమ్యూనికేషన్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని హాజరుకానున్నారన్నారు. ప్రతిపాదిత పరుగు టైమ్ ఫార్మాట్, ఫన్ ఫార్మాట్లో ఉందని, 5కె, 10కె పరుగులు సమయానుకూల పద్ధతిలో 3కె అనేది ఫన్ రన్, ఐ ఎస్ కె, 10 కె పరుగు కోసం పాల్గొనేవారికి ఆర్ ఎఫ్ ఐడి చిప్లతో కూడిన బి ఐ బి ఎస్ అందించబడతాయన్నారు. 3కె ఫన్ రన్ కోసం సాధారణ బిబ్ మాత్రమే అందించబడుతుందన్నారు. ఈ పరుగులో పాల్గొనేవారికి టీ- షర్ట్, ఫినిషర్స్ మెడల్, హైడ్రేషన్, న్యూట్రిషన్ సపోర్ట్, వైద్య సదుపాయం అందిస్తున్నామన్నారు. పరుగు ముగింపు సమయమున అల్పాహారం సదుపాయం అందించబడుతుందన్నారు. 5కె, 10కె పురుషులు, మహిళల విభాగములలో విజేతలకు రూ.2,40,000/- వరకు నగదు రివార్డ్లు ప్రతిపాదించబడ్డాయన్నారు. పురుషులు %d% మహిళలు (టాప్ 3 ఫినిషర్లు) 25 ఏళ్లలోపు 25 నుండి 40 ఏళ్లు, 40 ఏళ్లు పైబడిన వారు అర్హులన్నారు. ప్రతిపాదిత పరుగు కోసం రూట్ మ్యాప్ ఏల్ కాలేజ్ (బీ.ఈడీ) గుంటూరు నుండి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ హాస్టల్ మీదుగా (3కె పరుగు కోసం - 1.5 కిమీలు) ప్రభుత్వ ఫీవర్ హాస్పిటల్ మీదుగా (5 కె రన్-2.5 కిమీల కోసం) హోసన్నా మందిర్ (10కె పరుగు కోసం- 5కిలోమీటర్లు), ప్రారంభ స్థానం అయినటువంటి ఏఎల్ కళాశాల (బీఈడీ), గుంటూరు వద్ద ముగించబడుతుందన్నారు. ఔత్సాహికులు వారి వివరములు ఆన్లైన్ మోడ్ లో https://indiapostrunap.iq301.com సంప్రదించాలని కోరారు. ఈ పరుగు కై ఇప్పటి వరకు 200 మంది ఔత్సాహికులు ఆన్లైన్ మోడ్ లో నమోదు చేసుకున్నారన్నారు. విజేతలకు నగదు రూపం లో ఇవ్వబడే బహుమతులు అదే రోజు పరుగు ప్రారంభ వేదిక అయిన ఏఎల్(ఆంధ్ర లూథరన్ కళాశాల) (బీఈడీ), గుంటూర్లో ఇవ్వబడుతుందన్నారు.



## వైసీపీ ఆధ్వర్యంలో

# ప్రత్యేక పూజలు


**పామర్రు సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు గాను ఈనెల 28వ తేదీ శనివారం మంటాడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు పామరు మాజీ శాసనసభ్యుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ తెలిపారు. పామర్రు లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వెంకటేశ్వర స్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం పమిడిముక్కల మండలం మంటాడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అనిల్ కుమార్ కోరారు.

# రక్తహీనతను ముందుగా గుర్తించడం ముఖ్యం

**విజయవాడ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** రక్తహీనతను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యమని ప్రోక్టర్, గాంబల్ హెల్త్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ థాట్టే తెలిపారు. రక్తహీనతపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ఐరన్ డెఫిషియన్సీ అనీమియా (ఐడీఏ) ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి పీ&జీ హెల్త్ ఇండియా, భారతదేశంలోని ప్రముఖ హెల్త్కేర్ అసోసియేషన్లలో ఒకటైన ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్ ఫెడరేషన్తో కలిసి '12 కా నారా' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించామన్నారు. తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం.. దేశంలో 57 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. అనేక కేసులు అవి తీవ్రమయ్యే వరకు గుర్తించబడవన్నారు. '12 కా నారా' అనేది అవగాహన, చర్య మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడిందని తెలిపారు. 12 సరైన హెచ్బీ స్థాయిని నిర్వహించడం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నారు. ప్రత్యేకంగా మహిళల్లో రక్తహీనతను ముందుగా గుర్తించడం విద్యను లక్ష్యంగా చేసుకుందన్నారు. రక్తహీనత మన జనాభాలో అధిక భాగాన్ని ప్రభావితం చేస్తున్నందున.. ముందుగా గుర్తించడం, సకాలంలో జోక్యాన్ని ప్రోత్సహించడానికి సమిష్టి కృషి అవసరమన్నారు. మన దేశంలోని లోతట్టు ప్రాంతాలకు రోగనిర్ధారణ, చికిత్స, నిర్వహణను తీసుకెళ్లిన 'నా నా అనీమియా బస్ యాత్ర' వంటి కార్యక్రమాల ద్వారా పీ&జీ హెల్త్ లివోజెన్ ఈ ప్రయత్నాలలో ముందంజలో ఉందన్నారు. '12 కా నారా' ఈ నిబద్ధతకు పట్టణ కమ్యూనిటీలలో మహిళల ఆరోగ్యానికి సాధికారత కల్పించడం అన్నారు.

50 శాతం రక్తహీనత కలిగిన స్త్రీలు తేలికపాటి రక్తహీనతతో బాధపడుతున్నప్పటికీ, ఎక్కువ కాలం చికిత్స చేయకుండా వదిలేస్తే తీవ్రంగా ప్రభావితం అవుతారన్నారు. ఎఫ్ ఓ జీ ఎస్ ఐ ప్రెసిడెంట్ డాక్టర్ జయదీప్ ట్యాంక్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత సాధారణ పోషకాహార లోపాలలో ఐరన్ లోపం అనీమియా ఒకటన్నారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, అది శారీరక పెరుగుదల, అభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందన్నారు. '12 కా నారా' కోసం పీ&జీ హెల్త్తో మరోసారి భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. దీనిలో అనేక రాష్ట్రాల్లోని 21ఎఫ్ ఓ జీ ఎస్ ఐ చాప్టర్ల వైద్యులు సరైన హిమోగ్లోబిన్ స్థాయిలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి, తగిన చర్యలు తీసుకోవడానికి పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. ఇది సమస్యను ముందుగా గుర్తించడానికి సకాలంలో వైద్యాన్ని ఎనేబుల్ చేయడానికి సహాయపడుతుందని తెలిపారు.

## ఒప్పో నుంచి రెనో12 ప్రో మనీష్ మల్హోత్రా లిమిటెడ్ ఎడిషన్



**విజయవాడ మేజర్ న్యూస్ :** పండుగ సీజన్ సందర్భంగా రెనో12 ప్రో మనీష్ మల్హోత్రా లిమిటెడ్ ఎడిషన్ ను ఒప్పో ఇండియా విడుదల చేసింది. మనీష్ మల్హోత్రా ఐకానిక్ వరల్డ్ కలెక్షన్ నుంచి ప్రేరణ పొందిన ఈ ప్రత్యేక ఎడిషన్, భారతదేశపు శక్తివంతమైన సంస్కృతిని, సంప్రదాయాలను ఆచరించుకునేందుకు సరైన స్మార్ట్ఫోన్. సొగసైన బ్లాక్ బ్యాక్డ్రాప్లో క్లిష్టమైన గోల్డ్ ఫిలిగ్రీ, పూల ఎంబ్రాయిడరీతో భారతీయ డిజైన్ వారసత్వ సంపదను ప్రతిబింబిస్తుంది. మనీష్ మల్హోత్రా సిగ్నేచర్ మోటిఫ్లతో ఒప్పో వినూత్న మెటీరియల్ డిజైన్ కలయిక భారతదేశంలోని పండగ స్ఫూర్తిని అద్భుతమైన వేడుకలో లగ్జరీ, హస్తకళను మిళితం చేస్తుంది.

## పంట రక్షణ కోసం హలో గోద్రేజ్ హెల్ప్లైన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతి పెద్ద, వైవిధ్యభరితమైన ఆహార, వ్యవసాయ వ్యాపార సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (జీఏవీఎల్), హలో గోద్రేజ్ హెల్ప్లైన్ ను ప్రారంభించింది. పంట రక్షణకు వాస్తవ సమయంలో ఫోన్ కాల్ ద్వారా నిపుణుల సలహాలను అందించడానికి బహుభాషా వ్యవసాయ సలహా హెల్ప్లైన్ ఉపయోగపడుతుంది. దేశవ్యాప్తంగా హిందీ, మరాఠీ, కన్నడ, తెలుగు, తమిళం, బెంగాలీ, పంజాబీ, ఇంగ్లీషు మొత్తం ఎనిమిది ప్రాంతీయ భాషల్లో రైతులకు అందుబాటులో ఉండేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కొత్త కార్యక్రమం, రైతులకు పూర్తి చేయూత అందించటం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచాలనే కంపెనీ ప్రయత్నాలకు అనుగుణంగా, రైతులకు అవసరమైనప్పుడల్లా ఒక్క కాల్ దూరంలో అందుబాటులో ఉంటుంది.

## కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖతో అమెజాన్ ఇండియా అవగాహన ఒప్పందం




**విజయవాడ మేజర్ న్యూస్ :** కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖతో అమెజాన్ ఇండియా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తన స్టాఫింగ్ ఏజెన్సీలు అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను పోస్ట్ చేసేందుకు మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్ను వినియోగించుకునేందుకు ఒప్పంద పత్రంపై సంతకం చేశామని అమెజాన్ ఇండియా ప్రకటించింది. నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ నుంచి అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, సోర్స్ వివరాలను అభ్యర్థులకు తెలియజేసేందుకు అమెజాన్ ఇండియా, స్టాఫింగ్ ఏజెన్సీలకు ఈ ఒప్పందం సహాయపడుతుంది. నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్లో నమోదు చేసుకున్న ఉద్యోగార్థులు, అమెజాన్లో అందుబాటులో ఉన్న సంబంధిత అవకాశాలను తేలికగా శోధించేందుకు, దరఖాస్తు చేసుకునేందుకు కూడా ఇది వీలు కల్పిస్తుంది.

## ఎమ్మెల్యే సౌమ్యని మర్యాదపూర్వకంగా కలిసిన గంగాధర్



**నందిగామ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** పట్టణం కాకాని నగర్ శాసనసభ్యుల వారి కార్యాలయంలో శుక్రవారం ఇటీవల జరిగిన సాధారణ బదిలీలపై నందిగామకు బదిలీ అయిన వివిధ శాఖల అధికారులు శాసన సభ్యులు తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నందిగామ ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే సౌమ్య ని కలిశారు.



## నందిగామ ఏపీ ఎన్జీవో నూతన కమిటీ ఎన్నిక

**నందిగామ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** ఏపీఎన్జీవో నందిగామ తాలూకా సంఘంలో జరిగిన కో ఆప్షన్ ఎన్నికలో సదరు ఎన్నికలో ఏపీఎ న్జీవో సంఘం నందిగామ తాలూకా ప్రెసిడెంట్ గా షేక్ బషు,కార్యదర్శి గా యం సాయిరామ్, కోశాధికారిగా మహమ్మద్. అబ్దుల్లా షరీఫ్,ఉపాధ్యక్షులు -1 గా కె నవీన్,ఉపాధ్యక్షులు - 2 గా సురేష్, జాయింట్ సెక్రటరీ గా మణి బాబు ని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి హాజరు అయ్యి నూతన కార్యవర్గం కు శుభాకాంక్షలు తెలిపి అందరూ కష్టపడి పని చేయాలని,ఉద్యోగ సమస్యలు పరిష్కారం చేసే విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ హోదా కలిగిన పలు శాఖ ల ఉద్యోగులు పాల్గొన్నారు.

26

సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఖాజా దుర్గారాణి



నందిగామ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్:సబ్ రిజిస్టర్ గా శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టిన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రయవిక్రయాలకు సంబంధించి సలహాలు సూచనలు సమస్యలు ఏమైనా ఉంటే తనని నేరుగా సంప్రదించాలని కోరారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నిబంధనలకు లోబడే కార్యకలాపాలు కొనసాగిస్తామని అమె వెల్లడించారు.

## ప్రాయశ్చిత దీక్ష సంప్రోక్షణ



**పెడన మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డు లో అవశేషాలు కలప టం వలన గత ప్రభుత్వ నిరంకుశత్వ నికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కాపాడదాం అనే పిలుపుమేరకు గూడూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రాయశ్చిత దీక్ష నిర్వహించామని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, నియోజకవర్గ జనసేన నాయ కులు దాసరి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు జనసేన టిడిపి కూటమి నాయకులతో కలిసి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ తిరుమల మహా ప్రసాదం లడ్డులో అవశేషాలు ఆలయ పవిత్రత పవిత్రం అయిందని గత ప్రభుత్వ హయాంలో జరగటం వల్ల రా ష్ట్రం మొత్తం ఉప ముఖ్యమంత్రి పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగు మండలాల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిప్రదాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు





**కోడూరు, మేజర్ న్యూస్ :** అభివృద్ధిలో స్ఫూర్తిప్రదాత స్వర్గీయ మండలి వెం కట కృష్ణారావు అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు వర్ధంతి కార్యక్రమాలు వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అవనిగడ్డ మండలం పులిగడ్డ ఆక్విడెక్ట్, టోల్ గేట్ల వద్ద ఉన్న స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు విగ్రహాలకు, స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు - ప్రభావతిల స్మారక ఘాట్ వద్ద పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. కార్య క్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్, కూటమి నాయకులు మండలి శేషు, సింహాద్రి పవన్, మండలి సుధీర్, గుంటూరు వినయ్, నాగిడి రాంబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, రాంబాబు, మండలి సురేష్, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటి నూతన అధ్యక్షులుగా గొల్లు కృష్ణ ప్రమాణ స్వీకారం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా గొల్లు కృష్ణ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వార్తాభి భవనంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రోజున దేశంలో ఒక బలమైన శక్తిగా అవతరించిందని కేం ద్రంలో 230 ఎంపీ స్థానాలతో లోక్సభలో బలంగా ఉందని రాబోవు రోజుల్లో అటు జమ్ము కాశ్మీర్ గాని ఇటు హర్యానా గాని మహారాష్ట్ర గాని కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలతో అధికారంలో రాబోతోందని అన్నారు. మూడ్ ఆఫ్ ది నేషన్ మారిందని పరిస్థితులు ఎప్పుడు ఒకలాగే ఉండవని నాయకులు కార్యకర్తలు గమనించాలని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతోందని అన్నారు. విశాఖ ఉక్కు కోసం పోరాటం చేస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ అధికారంలో వచ్చిన తర్వాత విశాఖ ఉక్కు మీద మాట్లాడటం మానేశారని అధికారంలో ఉంటే ఒకలా లేకపోతే ఒకలా మాట్లాడటం మంచి పరిణామం కాదన్నారు. గోలు కృష్ణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా అన్ని మండలాలు పట్టణా లు గ్రామాలు వార్డులు డివిజన్లు కమిటీలు వేసి రానున్న రోజుల్లో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రుద్రరాజుని మేళతాళాలు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధిష్టానం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు ధనేకుల మురళీమోహన్రావు, ప్రధాన కార్యదర్శులు వింత సంజీవరెడ్డి, మొవ్వ మోహన్ రావు, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి గురునాథం, మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ మతీన్, పెనమలూరు వెలిశెల సుబ్రహ్మణ్యం, గుడివాడ వడ్డాది గోవిందరావు, పిసిసి సభ్యులు కోక ఫణి భూషణ్, లింగాల సుధాకర్, కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కొనసాగించాలి




**నందిగామ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్:** పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యా హ్న భోజన పథకం కార్మికులు,శానిటేషన్ వర్కర్లు, వాచ్మెన్లను రాజకీయ కార ణాలతో తొలగించరాదని,ప్రస్తుతం పనిచేస్తున్న వారిని యధాతథంగా కొనసాగించాలి -(సీఐటీయూ) డిమాండ్ చేశారు. పట్టణంలోని డివైఈవో కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటియు నాయకులు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గత 23 సంవత్సరాలుగా ప్రైమరీ,అప్పర్ ప్రైమరీ,హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారాన్ని వండిపెడుతున్నారు.మౌలిక సదుపా యాలు సక్రమంగా లేకపోయినా,ప్రభుత్వం నుండి బిల్లులు సకాలంలో రాక పోయినా అప్పులు తెచ్చి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ వంట చేసి పెడుతున్నారు. అనేక సంవత్సరాలుగా దీనినే నమ్ముకుని జీవిస్తున్నారు. అయితే నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత నందిగామ రెవెన్యూ డివిజన్ పరి ధిలోని వివిధ మండలాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను, శానిటేషన్ వర్కర్లను,వాచ్మెన్లను పని నుండి బలవంతంగా తొలగిస్తున్నారు.వారు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ,వారిపై ఎలాంటి రిమార్కులు లేకపోయినప్పటికీ అనేక సంవత్సరాలుగా ఇబ్బందులకోర్చి పని చేస్తున్న కార్మికులను రాజకీయ కారణాలతో తొలగిస్తున్నారు. ఇప్పటికే నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందిగామ మండలం లింగాలపాడు జిల్లా పరిషత్,ఎంపీపీ స్కూల్లో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న నలుగురు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు,ముగ్గురు శానిటేషన్ వర్కర్లను,అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఇద్దరిని, చందర్లపాడు మండలం ముప్పాళ్ళ యం.పి.యుపి స్కూల్లో ఇద్దరిని, పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయగూడెం యం.పి.యుపి స్కూల్లో ఇద్దరిని,అనిగండ్లపాడు జిల్లా పరిషత్ స్కూల్లో నలుగురిని, వీరులపాడు మండలం జుజ్జూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ముగ్గురు మధ్యాహ్న పథక పథకం కార్మికులు,ఒక వాచ్మెన్ను అక్రమంగా తొలగించారు.ఇంకా అనేక చోట్ల తొలగిస్తామని బెదిరిస్తున్నారు.ప్రస్తుతం పనిచేస్తున్న వారెవరినీ రాజకీయ కారణాలతో తొలగించకుండా యధాతథంగా కొనసాగించేలా తమరు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాము.ఇదే పద్ధతి కొనసాగితే కార్మికులందరినీ ఐక్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు కూడా సిద్ధమవుతామని ప్రభుత్వ నికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, మధ్యాహ్నం భోజన కార్మికులు వేల్పుల ఏసోబు, కళావతి, సత్యవతి, పుల్లయ్య, శ్యామ్ కార్మికులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యేకి సన్మానం



**చల్లపల్లి, సెప్టెంబరు 27, మేజర్ న్యూస్ :** పంటలకు ఈ క్రాప్ చేయించి వరద నష్టపరిహారం వచ్చేలా చూసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్కు వెలివోలు లంక రైతులు శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, వెలివోలు లంకలో 136 మంది రైతులకు సంబంధించిన మల్బరీ, పసుపు, కంద, అరటి పంటలు వరద కారణంగా నష్టపోయామన్నారు. సాంకేతిక కారణాలతో తమ భూములు ఈ క్రాప్ అవలేదనీ, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి ఈ క్రాప్ నమోదుచేయించి పంట నష్టపరిహారం మంజూరుకు కృషిచేశారని తెలిపారు. తమ సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువనేత మండలి వెంకట్రామ్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలివోలు రైతులు కోనేరు శ్రీనివాసరావు, పెనుమత్స కృష్ణ, పెనుమత్స రాజారత్నం, అశోక్, కుంపటి శివశంకర్, గొరికపూడి శేఖర్, కొడాలి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమినేతల ఆధ్వర్యంలో ఘనంగా మండలి వెంకటకృష్ణారావు వర్ధంతి



**కోడూరు, మేజర్ న్యూస్ :** స్వర్గీయ మండలి వెంకటకృష్ణ రావు వర్ధంతి సందర్భంగా శుక్రవారం కూటమి నేతల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ హాజరై ముందుగా మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కూటమి నేతలు ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరమును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దల జయంతి, వర్ధంతి కార్యక్రమాల కు నేతలు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం సంతోషదగ్గ విషయం అని ప్రజలు ఎలాంటి కార్యక్రమాలను సద్వినియోగ పరుచుకోవాలని ప్రభుత్వం కూడా పశుపోషణ, వ్యవసాయం మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కోడూరు మండల కూటమినేతలను అభినందించారు. కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖర రావు, పిల్లి మల్లికార్జునరావు, సుంకర లక్ష్మి, తోట రాంబాబు,జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, ముద్దినేని చంద్రావు బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, పూత బోయిన శ్రీనివాసరావు, మద్దూరి కాంతారావు, దేవన బోయిన వెంకటేశ్వరరావు, మేడా శివాజీ, బొలిశెట్టి విటల్ రావు, ఉప్పాల పోతురాజు, అద్దంకి పాండురంగారావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, వీరంకి వెంకన్న, తాతా పోతురాజు, వేములపల్లి శ్రీకృష్ణ, వేములపల్లి రాజేష్, కాగిత ప్రసాద్, తోట సూర్యం, తోట లక్ష్మణరావు, మింగి శివయ్య, ఎలవర్తి వెంకటేశ్వరరావు, బొడ్డు వెంకన్న, అప్పికట్ల రవీంద్రబాబు, అప్పికట్ల నరసింహారావు, బండే వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చేయూత

**నందిగామ, సెప్టెంబర్ 27,మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వీరులపాడు మండలాల రిటైర్డ్ ఎంప్లాయిస్ సేకరించిన మొత్తాన్ని శుక్రవారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారన్నారు. వారు సేకరించిన మొత్తం రూ.11, 116 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్ రూపములో అందజేశారు. అపార అనుభవం, సామాజిక దృక్పథం కలిగిన రిటైర్డ్ ఎంప్లాయిస్ ను ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య అభినందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, విపత్తు సమయంలో ఏడుపదుల వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చొరవ, సమయస్ఫూర్తి అద్భుతమని ప్రశంసించారు. కలెక్టరేట్‌లో 9 రోజులపాటు బస్సులోనే ఉంటూ అధికారులను చంద్రబాబు పరుగులు పెట్టించారని అన్నారు. వరదలో చిక్కుకుపోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నహస్తం అందించారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పాలన దక్షత వరద బాధితులను విపత్తు నుంచి గట్టెక్కించిందని చెప్పారు. దేశంలో ఏ నాయకుడు చంద్రబాబు మాదిరిగా విపత్తుల సమయంలో ఇలా స్పందించిన దాఖలాలు లేవని తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు దావు చినబాబును పరామర్శించిన కోడూరు మండల కూటమి నేతలు



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దావు చిన్న బాబు మాతృమూర్తి దావు ప్రమీల గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో కోమాలో ఉండగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి ప్రమీలని పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పిన కోడూరు మండల కూటమి నేతలు. కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖర్ రావు, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, కొక్కిలి గడ్డ జాన్ విల్సన్, దావు మల్లీ, లంకె వెంకటస్వామి, బండే వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**నందిగామ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** క్రీస్తు సంఘం,దూలాస్ ట్రస్టు ఆధ్వర్యంలో దూలాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు దుస్తులు పంపిణీ చేశారు. దూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ క్రీస్తు సంఘం నందిగామ, గోల్డెన్ బర్డ్స్, వివేకానంద స్కూల్ విద్యార్థులు వరదబాధితుల సహాయార్థం ఆహారం, బట్టలు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల ట్రస్ట్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. అందులో భాగంగానే దూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు ఆహారం బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చిన్నారుల చేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్టు అధినేత డాక్టర్ పగిడిపల్లి మణి ఆనంద్ మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవునితో సమానం అని అందువలనే గోల్డెన్ బర్డ్స్ దూలాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వివేకానంద స్కూల్ విద్యార్థులు అందరి చేత ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాలలో వరద బాధితులు సహాయార్థం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి మనీ ఆనంద్, డైరెక్టర్ పగిడిపల్లి దేవ సహాయం, సభ్యులు పగిడిపల్లి నాని,రత్న వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం ఇప్పించిన ఎమ్మెల్యేకు లంక రైతుల సన్మానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో లంక రైతులను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఆదుకుందని జనసేన పార్టీ వెలివోలు గ్రామ అధ్యక్షులు కోనేరు శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌లను కలిసి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం వెలివోలు పరిధిలో సీడేపూడి లంక రైతులు కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కృష్ణానది వరదలకు చల్లపల్లి మండలం వెలివోలు పరిధిలో సీడేపూడి లంకలో 136 మంది రైతులకు సంబంధించిన మల్బరి, పసుపు, కంద, అరటి పంటలు నష్టపోయినట్లు తెలిపారు. సొసైటీ భూములు కావటంతో ఈ-క్రాప్ లేదని అధికారులు పంట నష్టం నమోదు చేయలేదని, ఈ సమస్యను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే అధికారులతో మాట్లాడి ఈ-క్రాప్ చేయించి, పంట నష్ట పరిహారం సకాలంలో మంజూరు చేయించారని తెలిపారు. మల్బరి రైతులకు హెక్టారుకు రూ.25 వేలు, పసుపు, అరటి, కందకు హెక్టారుకు రూ.35 వేలు చొప్పున నష్ట పరిహారం మంజూరు చేయించారని వివరించారు. తమ సమస్య పరిష్కారం చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పెనుమత్స కృష్ణ, రైతులు పెనుమత్స రాజారత్నం, అశోక్, కుంపటి శివశంకర్, గొరికపూడి శేఖర్, కొడాలి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## కొనకళ్ళకి శుభాకాంక్షలు తెలిపిన బోడే ప్రసాద్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నికైన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మర్యాదపూర్వకంగా మచిలీపట్నం కొనకళ్ళ నారాయణరావునీ గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు. పెనమలూరు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కలెక్టర్ నీ కలిసిన పంచాయితి రాజ్ అధికారులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీనీ నగరంలోని వారి కలక్టరేట్ ఛాంబర్‌లో నూతనంగా నియమితులైన పంచాయతీరాజ్ ఎస్ ఈ, పివి రమణ రావు, పంచాయతీరాజ్ ఈ ఈ.సుధాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన

## మంగినపూడి, తవిశపూడి పంచాయితీలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం మంగినపూడి, తవిశపూడి పంచాయతీలల్లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జి లంకే శేషగిరి.పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మొన్న వచ్చిన వరదలాల్లో మునకకు గురైన పంట పొలాలకు పది రోజుల్లోనే పంట నష్టపరిహారం ఇవ్వటం రైతులపైన కూటమి ప్రభుత్వానికి ఉన్నా ప్రేమకు నిదర్శనమన్నారు.అదే విధంగా ప్రభుత్వం వచ్చిన వెంటనే కాలువలల్లో గుర్రపు డెక్కా, తూడు తొలిగించమన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయగలిగేది ఒక్క కూటమి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి సోమశేఖర్, సిరివెళ్ళ సాంబయ్య, మెండు భానుముర్తి, నాగు, శ్రీపతి నాంచారయ్య, తోట రాము, కూనపరెడ్డి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన శ్రీకాకుళం విద్యార్థులు



**కోడూరు, మేజర్ న్యూస్ :** స్వర్ణనాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా ఘంటసాల మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన, వక్రుత్వ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీకాకుళం విద్యార్థులు రెండింటిలోను ప్రథమ స్థానంలో వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు ఏఏపీ భువనేశ్వరి తెలియజేశారు. 9వ తరగతి చదువుతున్న ఆత్కూరి జ్యోతి వ్యాస రచనలో ప్రథమ స్థానం, 9వ తరగతి చదువుతున్న తోపుల హంసిక ఫణి దేవి వకృత్వం లో ప్రథమ స్థానం పొంది ఎంఈవో మోమిన్ నుండీ బహుమతులు అందుకునగా మరికొంత మందికి కనసోలేషన్ బహుమతులు లభించాయి. వీరిని తీర్చి దిద్దిన ఉపాధ్యాయులును, విద్యార్థులను పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**'మచిలీపట్నం-రేపల్లే రైల్వే లైన్' అంశంపై మంత్రితో రెండోసారి భేటీ**

**రైల్వే లైన్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న రైల్వే మంత్రి, ఉన్నతాధికారులు**

**త్వరితగతిన అధ్యయనం చేపట్టాలని కోరిన ఎంపీ బాలశౌరి**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా దివిసీమప్రాంత చిరకాల కోరిక అయిన మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణంపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఢిల్లీలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి శుక్రవారం భేటీ అయ్యారు. ఇప్పటికే ఓ దఫా గత నెలలో రైల్వే మంత్రిని భేటీ అయిన ఎంపీ బాలశౌరి మరోసారి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం ఆవశ్యకతను, ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. మచిలీపట్నం - రేపల్లె లైనుకు సంబంధించి సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి డీపీఆర్ తయారు చేసే విధంగా చొరవచూపాలని, ఆ విధంగా అధికారులకు ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని ఎంపీ కోరారు. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ దశాబ్దాల నుంచి పెండింగ్‌లో ఉన్న డిమాండ్ అని ఈ లైను ఏర్పాటు చేస్తే దివిసీమ ప్రజల చిరకాల కోరిక తీరుతుందని ఎంపీ బాలశౌరి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి వివరించారు. ఈ అంశంపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. గత కొన్ని దశాబ్దాలుగా కృష్ణా జిల్లా ప్రజలు, దివిసీమ వాసులు ఈ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారని ఎంపీ బాలశౌరి అన్నారు. వారి కలసాకారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని ఎంపీ బాలశౌరి చెప్పారు. అధికారులకు అన్ని విధాలుగా సహకారం అందజేసి రైల్వే లైన్ ఏర్పాటు కోసం చర్యలు చేపడతానని అన్నారు. మచిలీపట్నం - రెపల్లె రైల్వే లైన్ వల్ల ప్రయోజనాలు.. మచిలీపట్నం నుంచి వయా గుడివాడ, విజయవాడ, తెనాలి చేరుకోవాలంటే సుమారు 120కి. మీ ప్రయాణించాలని ఎంపీ బాలశౌరి తెలిపారు. అదే మచిలీపట్నం రేపల్లె రైల్వే లైను ఏర్పాటు చేస్తే తెనాలి చేరుకోవడానికి చాలా వరకు దూరం, సమయం కలిసి వస్తుందని అక్కడి నుంచి చెన్నై, తిరుపతి, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సులువుగా ఉంటుందని ఎంపీ తెలిపారు. ప్రధానంగా విజయవాడ జంక్షన్ మీద ట్రాఫిక్ భారం పడకుండా ఉంటుందన్నారు. ప్రయాణికులే కాకుండా.. ముఖ్యంగా మత్స్యసంపద అయిన చేపలు, రొయ్యలు రవాణా చేసేందుకు సులువుగా ఉంటుందని ఎంపీ బాలశౌరి అన్నారు. త్వరలో పోర్టు నిర్మాణం కూడా పూర్తి కావస్తున్నందున, ఈ రైల్వే లైన్ సరకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ విన్నపంపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి. మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం సాధ్యాసాధ్యాలను తెలుసుకుని కావలసిన వనరులు, ఇతర వివరాలు సేకరిస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలోని ఎంపీ బాలశౌరికి లేఖ రూపంలో తెలిపారు. త్వరితగతిన అధికారులకు ఆదేశాలు అందజేసి రైల్వే లైన్ ఏర్పాటు అంశంపై స్టడీ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంపై అధ్యయనం చేస్తామని ఎంపీ బాలశౌరికి తెలియజేశారు. ఈక్రమంలో మరోసారి ఎంపీ బాలశౌరి కేంద్ర రైల్వే మంత్రితో భేటీ అయ్యి రైల్వే లైను నిర్మాణం అంశాన్ని మంత్రికి గుర్తు చేశారు. దీంతో రైల్వే లైన్ నిర్మాణంపై అధ్యయం చేసే పనులు అతి త్వరలోనే ప్రారంభం అవుతాయని ఎంపీ బాలశౌరి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# వర్షం పడితే ఇళ్లల్లోనికి నీళ్లు

**సీతనపల్లి ఎస్సీ కాలనీ పరిస్థితి**

**నీటి నిల్వతో రోగాల బారిన ప్రజలు**

**కనీసం కచ్చా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతి**



**కృత్తివెన్ను సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** ఏ ప్రభుత్వం వచ్చినా ఒరిగేది ఏమీ లేదంటూ సీతనపల్లి ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సీతనపల్లి దళితవాడలో వర్షం పడుతుంటే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి అంతేకాకుండా వర్షపు నీరు పల్లపు ఇళ్ళల్లోనికి వెళ్లడంతో ప్రజలు పడుతున్న ఇక్కట్లు అన్ని ఇన్ని కావు. గ్రామంలో కొన్నిచోట్ల రోడ్లు లేక వర్షపు నీటిలోనే నడిచి వెళ్లాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. రోడ్లు ఉన్నచోట డ్రైనేజీ లేకపోవడం వల్ల వర్షపు నీరు బయటికి వెళ్లే అవకాశం లేదు దీంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. పాలకులు వస్తున్నారు పోతున్నారు తప్ప కనీసం గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా ఏ నాయకుడు ఆలోచన చేయడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆయన గ్రామాలలో రోడ్లు ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అంతవరకు కనీసం కచ్చా డ్రైనేజీలు తవ్వించి వర్షపు నీటిని బయటికి పంపే ఏర్పాట్లు చేయడమే కాకుండా బ్లీచింగ్ చల్లించి పారిశుధ్యం పై శ్రద్ధ పెట్టాలని కోరుతున్నారు. చుట్టూ చెరువులు ఉండటం వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం వల్ల ప్రజలు వర్షపు నీటిలోనే నాలుగైదు రోజులు నివాసం చేయవలసిన పరిస్థితులు ఉన్నాయంటేనే గ్రామ పరిస్థితి అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో వర్షపు నీటిని బయటకు మళ్ళించే విధంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.


# నూతన అబ్కారీ పాలసీ అమలు సిద్ధం కావాలి

**ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ నిషాంత్ కుమార్**

**ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష**

**ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు, సమయపాలన తప్పని సరి**





**విజయవాడ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** అతి త్వరలో రానున్న నూతన ఎక్సైజ్ పాలసీ అమలుకు రాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసిద్ధంగా ఉండాలని ఆ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కమీషనరేట్ నుండి సంచాలకులు ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్‌లెట్ ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేసారు. సమీక్షల్లో భాగంగా డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లలో నిల్వలను ఎప్పటి కప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు. ప్రభుత్వానికి నష్టం వచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబోమని, తప్పని సరిగా సమయ పాలన పాటించాలని స్పష్టం చేసారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్లు తమ పరిధిలోని స్టేషన్ లను సందర్శించాలని ఆదేసించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసిక, అర్ధ-వార్షిక, వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలను నిర్వహించాలని నియామక అధికారులకు నిషాంత్ కుమార్ ఆదేశాలు జారీచేసారు. పాలసీ మార్పుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లు ప్రైవేట్ నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్‌లెట్‌ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, పిఓఎస్ మెషీన్‌లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు, ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని అయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలను అధికమించటానికి అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, సమస్యాత్మకంగా గుర్తించబడిన ప్రాంతాలలో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిప్యూటీ కమిషనర్‌లు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు అయా ప్రాంతాల నుండి సమీక్షలో పాల్గొన్నారు.

# కుమార్తె వైద్యవిద్యకు ఇంటి రుణం పొందేందుకు సాయం అందించండి

**తనఖా రిజిస్ట్రేషన్ అంటూ మోసంతో జీపీఏ, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు**

**మంత్రి నారా లోకేష్ 36వ రోజు "ప్రజాదర్బార్" కు విన్నపాలు**

**అడిగిందే తడవుగా దివ్యాంగుడికి వీల్ చైర్ అందించిన మంత్రి లోకేష్**



**విజయవాడ, మేజర్‌న్యూస్ :** ఉండవల్లిలోని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 36వ రోజు "ప్రజాదర్బార్" కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**మంత్రి లోకేష్ ను కదిలించిన దివ్యాంగుడి అభ్యర్థన**

**అప్పటికప్పుడే వీల్ చైర్ అందించి మంచి మనసు చాటుకున్న మంత్రి**

పుట్టుకతో పూర్తి అంగవైకల్యం బారిన పడి, కనీసం మాట్లాడలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడి అభ్యర్థన మంత్రి నారా లోకేష్ ను కదిలించింది. ప్రజాదర్బార్ కు వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఉండవల్లి నివాసంలో పలు వీల్ చైర్ లను అందుబాటులో ఉంచడం జరిగింది. అదే వీల్ చైర్ లో కుంచనపల్లికి చెందిన గాధం ఆనంద్ తేజ తల్లిదండ్రుల సాయంతో మంత్రి నారా లోకేష్ ను కలిశారు. తనను బయటకు తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు వీల్ చైర్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడు అడిగిందే తడవుగా అదే వీల్ చైర్ ను అందించి మంత్రి నారా లోకేష్ తన గొప్ప మనసు చాటుకున్నారు. మంత్రి నారా లోకేష్ మానవతా హృదయం పట్ల ఆనంద్ తేజ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అదే వీల్ చైర్ తో ఇంటికి తిరిగివెళ్లారు.

**నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు**

**ఇంటి రుణం పొందేందుకు సాయం అందించండి**

– కుమార్తె వైద్యవిద్య కోసం బ్యాంకు రుణం పొందేందుకు తన ఇంటికి ఎంటీఎంసీ, సీఆర్డీయే నుంచి పూర్తి అనుమతులు మంజూరయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని పెదవడ్లపూడికి చెందిన మున్నింగి పానకాలు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. 2009లో తన స్థలంలో రెండంతస్తుల ఇల్లు నిర్మించుకున్నానని, నిర్మాణ సమయంలో కార్పోరేషన్ విధివిధానాలు గ్రామానికి పూర్తిస్థాయిలో రానందున నిర్మాణ అనుమతులు తీసుకోలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోలాట్రల్ ష్యూరిటీ నిమిత్తం ఇంటిని తనఖా పెట్టి రుణం పొందేందుకు కార్పోరేషన్ ద్వారా తన ఇంటికి అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– వైసీపీ పాలనలో నకిలీ పాస్ పుస్తకాలతో గుంటూరు జిల్లా సిరిపురంలోని తన భూమిని అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మంగళగిరి బాపనయ్య నగర్ కు చెందిన షేక్ షబ్బీర్ విజ్ఞప్తి చేశారు. గిఫ్ట్ డీడ్ కింద సంక్రమించిన తమ భూమిని షేక్ అబ్దుల్ కరీం రీసర్వే చేయించి నకిలీ పాసుపుస్తకాలు సృష్టించారని ఫిర్యాదు చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– ఇంజనీరింగ్ చదివిన తనకు విజయవాడ, మంగళగిరి ప్రాంతాల్లో ఐటీ జాబ్ అవకాశం కల్పించాలని ఆత్మకూరుకు చెందిన కొండ మణికంఠ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– భర్త చనిపోయిన తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన చందులూరు విజయకుమారి విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పలుమార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేదని వాపోయారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– సొంత ట్రాక్టర్ కలిగిఉన్న తన భర్తకు స్థానికంగా ఉచిత ఇసుక సరఫరా చేసేందుకు అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన జొన్నకూటి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నామని, టీడీపీ సానుభూతిపరులనే నెపంతో గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక సరఫరా విషయంలో అక్రమ కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**

**తనఖా రిజిస్ట్రేషన్ అంటూ మోసం చేశారు**

– తనఖా రిజిస్ట్రేషన్ అని చెప్పి మోసంతో జీపీఏ, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకుని తమ భూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా భీమవరపుకోటకు చెందిన ఆళ్ల దేవి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. కుటుంబ అవసరాల కోసం తమ భూమిని తనఖా అని చెప్పి మళ్ల కోటేశ్వరరావు వద్ద 11 లక్షల రూపాయల రుణం తీసుకున్నాం. అయితే తనఖా రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్ రైటర్ తో కలిసి నమ్మించి మోసం చేశారు. ముందు తనఖా రిజిస్ట్రేషన్ అని తమకు ఆ విధంగానే స్టాంప్ పేపర్ చూపించారు. తర్వాత పేపర్ మార్చి జీపీయే, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే.. పొరపాటు జరిగిందని చెప్పి స్టాంప్ పేపర్ పై రాసి ఇచ్చారు. ఇప్పుడు వడ్డీతో కలిసి తమను రూ.43 చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాడని, భూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– అన్నమయ్య జిల్లా కోడూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్న తన భర్త గుండెపోటుతో అకాల మరణం చెందారని.. బీఎస్సీ, బీఈడీ చదివిన తనకు వయోపరిమితిని సడలించి కారుణ్య నియామక కింద ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కొరివి దాక్షాయణి విజ్ఞప్తి చేశారు. భర్త మరణంతో తమ జీవితాలు అంధకారమయ్యాయని, పిల్లల ఆలనాపాలన కోసం ఉద్యోగ కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– టీడీపీ సానుభూతిపరుడనే నెపంతో వైసీపీ పాలనలో అక్రమంగా తనపై కేసులు నమోదు చేశారని, విచారించి కేసులను ఉపసంహరించడంతో పాటు .. మంగళగిరి ఎంటీఎంసీ పరిధిలో చేసిన కాంట్రాక్టు పనుల బిల్లులు మంజూరయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని గుంటూరు 50వ డివిజన్ కు చెందిన పఠాన్ బాజీ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– బేడ, బుడ, జంగం కులాలకు షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సీ) సర్టిఫికెట్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా మేడపాడుకు చెందిన ఇంగువ ఆనందరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– గత పదేళ్ల నుంచి వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏపీ హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# చిన్నారుల దాతృత్వం స్ఫూర్తిదాయకం

**చిట్టి చేతులతో గట్టి సాయం**



**విజయవాడ, మేజర్‌న్యూస్ :** ఇటీవల విజయవాడను ముంచెత్తిన బుడమేరు వరదలతో విజయవాడలోని పలు ప్రాంతాలు అతలాకుతలమైన సంగతి విధితమే. ఈ నేపధ్యంలో గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు మండలం, దొండపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని విష్ణు, రజనీల కుమార్తెలు సాద్వి, శాన్వీలు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చారు. తాము దాచుకున్న పాకెట్ మనీ రూ.20వేలు నగదును తాడికొండమాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని శుక్రవారం ఆయన నివాసంలో కలిసి నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే పెద్ద మనసుతో మానవత్వం చాటుకున్న చిన్నారులను లోకేష్ అభినందించారు. చిన్నారుల సేవానిరతిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని లోకేష్ పేర్కొన్నారు.



## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**కోడూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అవనిగడ్డ జనసేన వీర మహిళ బచ్చు కృష్ణ కుమారి (కిట్టు నాయుడు) పిలుపునిచ్చారు. దివిగాంధీ, మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు వర్ధంతిని పురస్కరించుకొని మోపిదేవిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు గ్రామీణ యువజన వికాస్ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అవనిగడ్డ జనసేన వీర మహిళ బచ్చు. కృష్ణ కుమారి (కిట్టు నాయుడు )రక్తదానం చేశారు. రక్తదానం చేసి అటువంటి వారి ప్రాణాలను కాపాడటం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అని అన్నారు. రక్తదానం మహాదానమని, మహిళ కూడా రక్తదానం చేయటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, రక్తం ఇవ్వటం ద్వారా ఎన్నో ఉపయో గాలు ఉన్నాయి ఇచ్చినవారికి,, అన్నారు.మండలి రాజాబాబు, బండే రాఘవ, గుడివాక హరి, అవనిగడ్డ మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, మోపిదేవి మాజీ ఎంపీపీ మోర్ల విజయలక్ష్మి, యు.గంధరీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావు కాంస్య విగ్రహానికి జనసేన నేతలు నివాళి




**కోడూరు, మేజర్‌న్యూస్ :** దివిసీమ గాంధీ, మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు వర్ధంతి సందర్భంగా అవనిగడ్డలో జరిగిన కార్యక్రమంలో కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు. అవనిగడ్డలోని మండలి వెంకటకృష్ణారావు కాంస్య విగ్రహానికి జనసేన నేతలు ఘన నివాళు లర్పించారు. దివిసీమ అభివృద్ధికి మండలి వెంకట కృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య , జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, సాలెం పాలెం ఎంపీటీసీ సభ్యులు లంకే భాస్కర్ రావు, టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, లైన్స్ క్లబ్ కోడూరు దివిసీమ అధ్యక్షులు పూత బోయన సీతారత్న సాయిబాబు, ఎర్రంశెట్టి దామోదర్ రావు, జరుగు ఆదినారాయణ, పోతబోయిన కరుణ కుమార్, కాగితరామారావు, దాసరి వెంకట కృష్ణారావు బాదర్ల లోలాక్షుడు, కోట సురేంద్ర, యలవర్తి గోపి, చిట్టిప్రోలు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్స్.. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

**విజయవాడ, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి. సందర్భంగా ఈ రెండు జిల్లాల్లోని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలను పిలిపించి ఓటరు నమోదు కార్యక్రమం గురించి వివరించాం. 30.09.2024 నుంచి 6.11.2024 వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ వారి వెబ్ సైట్ లో ఓటు నమోదు చేసుకోవచ్చు. అలాగే ఎమ్మార్వో కార్యాలయం ద్వారా కూడా ఫారం 18 ధాఖలు చేసి ఓటు నమోదు చేసుకోవచ్చు. ఫారం 18లో పాస్‌పోర్ట్ ఫొటో, గెజిటెడ్ ఆఫీసర్ చే ధృవీకరించిన డిగ్రీ సర్టిఫికెట్ నకలు, ఎపిక్ కార్డు, ఆధార్ కార్డు కూడా జతపరచాలి. ఓటరుగా నమోదు కావడానికి జూన్ 2021లోపు డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండవలెను. ఈ అర్హతలున్నవారు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలోని పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేయవల్సిందిగా కోరుతున్నాను.

**గమనిక :** 10+2+3 పద్ధతిలో డిగ్రీ పాసైన వారు మాత్రమే ఓటరు నమోదుకు అర్హులు. అలాగే ఇంజినీరింగ్, మెడిసిన్, సీఏ ఇతర పీజీ డిప్లొమా పూర్తి చేసిన వారు కూడా ఓటరు నమోదుకు అర్హులు. 10వ తరగతి తరువాత దూరవిద్యలో పూర్తి చేసిన వారు అనర్హులు.

## ఆంధ్రప్రదేశ్ వరద బాధితుల కోసం రిలయన్స్ ఫౌండేషన్ రూ. 20 కోట్ల సాయం

**విజయవాడ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వరద బాధితులను ఆదుకునేందుకు రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం అందించింది. శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడును రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బోర్డు సభ్యులు పిఎంఎస్ ప్రసాద్‌బీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మెంటార్ పివిఎల్ మాధవరావులు కలిసి రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నీతా అంబానీ తరపున రూ. 20 కోట్ల చెక్‌ను అందజేశారు.

# ఈ-వేస్ట్ తరలింపుకు చర్యలు తీసుకోవాలి



## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) తరలింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారిణి జ.అరుణ, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజుతో సమావేశమై ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) తరలింపుపై చర్చించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలు, పట్టణాలలోని గృహాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ షాపులు, ఎలక్ట్రికల్ వస్తువుల అమ్మకపు షాపుల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించాలని ఇటీవల మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వివరాలపై కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 497 గ్రామపంచాయతీలతో పాటు పట్టణ స్థానిక సంస్థలు మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపాలిటీల నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరిస్తూ ఉన్నామని, ఇప్పటివరకు దాదాపు 1.5 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించినట్లు జిల్లా పంచాయతీ అధికారిణి కలెక్టర్కు వివరించారు. సేకరించిన మొత్తాన్ని మండలంలోని పోతేపల్లి వద్ద నిల్వ చేయాలని, అక్కడనుంచి రీసైక్లింగ్ కోసం సంబంధిత పరిశ్రమకు పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఇకనుండి నిరంతరంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించేందుకు వీలుగా మేజర్ పంచాయితీల్లో కియోస్క్‌లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# అప్పటి త్యాగానికి... ఇప్పుడు ఫలితం

## కొనకళ్ళకు కూటమి నాయకులు శుభాకాంక్షలు



**కృత్తివెన్ను సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో అధిష్టాన నిర్ణయానికి శిరసా వహించి ఎంపీ సీటును త్యాగం చేసినందుకు ఫలితంగా ఇప్పుడు ఆర్టీసీ చైర్మన్ పదవి వరించిందని కృత్తివెన్ను మండల కూటమి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా ఎన్నికైన మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావును కృత్తివెన్ను మండల కూటమి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు కూటమి అభ్యర్థులతో కాసేపు ముచ్చటించారు. కృత్తివెన్ను మండల పరిసర ప్రాంతాల గురించి అక్కడ జరుగుతున్న పరిపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మీకు ఏ విధమైన అవసరం ఏ సమయంలో వచ్చిన నా వద్దకు వచ్చి సమస్య వివరిస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కు అందరూ చేదోడు వాదోడుగా ఉండి ఆయనను ముందుకు నడిపించేందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





25
14 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ
పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న విశ్వసనీయత ఇదే
ఎమ్మెల్యే కుమార్ రాజా

పామర్రు సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నగదు సహాయం అందించడం పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న విశ్వసనీయతను తెలియజేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శుక్రవారం పామర్రు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అలాగే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న అనంతరం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందదాయకమన్నారు. నియోజకవర్గ పరిధిలోని 14 మందికి రూ.11,56,946 ల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పేదలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే విధంగా సహకరిస్తున్నారని అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు ఇదే ఆదరాభిమానాలను తమపై చూపించాలని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సేవకుడిలా పని చేస్తానని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్ కుమార్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, చాట్ల రమేష్, మైనేని నరేంద్ర, దాలిపర్తి ప్రసాద్, తాతినేని బాబి, తదితరులు పాల్గొన్నారు.

## వన్ ట్రాఫిక్ ఏసీపీగా పి.రామచంద్రరావు బాధ్యతలు



**విజయవాడ, సెప్టెంబర్ 27, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో డీఎస్పీ పి.రామచంద్ర రావుని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో వన్ ట్రాఫిక్ ఏ.సి.పి.గా నియమించారు. ఈ సందర్భంగా వన్ ట్రాఫిక్ ఏ.సి.పి. కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే ధ్యేయం



**కోడూరు, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలలో సామాజిక పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు, అన్న క్యాంటీన్ పునరుద్ధరణ మొదలగు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని రాబోవు రోజుల్లో మిగిలిన హామీలు కూడా అమలవుతాయని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులు సందర్భంగా ప్రభుత్వం ప్రారంభించిన' ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను సచివాలయ సిబ్బందితో కలిసి ఈరోజు కోడూరు మండలం అంబటి బ్రాహ్మణయ్య కాలనీ లో ఇంటింటికి తిరుగుతూ పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖర రావు జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, బచ్చు వెంకటేష్, దామర్ల నారాయణ, దావు మల్లీ, బెల్లంకొండ కురుమ కోటేశ్వరరావు, మోర్ల మాణిక్యరావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, గాదె భాస్కర్ రావు, యార్లగడ్డ రమణ, గాదే అనిల్, బెల్లంకొండ శివన్నారాయణ, బుర్ర వీర రాఘవయ్య, నారగం కోటేశ్వరరావు, మహమ్మద్ ఇమ్రాన్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్



**కృత్తివెన్ను సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ :** ప్రముఖ సంఘ సంస్కర్త, బ్రహ్మ సమాజ స్థాపకుడు రాజా రామ్ మోహన్ రాయ్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెంలో శుక్రవారం ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాజా రామ్ మోహన్ రాయ్ ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, బెంగాలీ, అరబిక్, పర్షియన్ భాషల్లో నిపుణులు అని,దేశంలో బాల్య వివాహాలు,సతీ సహ గమనం వంటి దురాచారాలను తీవ్రంగా వ్యతి రేకించి,వాటిని రద్దు చేయడం లో విజయవంతం అయ్యారని అన్నారు. 1828 లో ఈయన బ్రహ్మ సమాజ్ ను స్థాపించారని,వితంతు పునర్వివాహాలు జరిపించడం తో పాటు స్త్రీ విద్య కోసం విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్, యేసుబాబు, జె రాజ్యలక్ష్మి, మురళీకృష్ణ, జి రాజ్యలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
సూర్య దినపత్రిక నందు
కంచికచర్ల, చందర్లపాడు,
ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో
పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999